క్లుప్తంగా

నేడు నీటి సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి రూరల్: నేడు 15 (శనివారం) భూపాలపల్లి పట్టణంలో నీటి సరఫరాకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు, పైపులైను బిగించుట, మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్న నేపథ్యంలో భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కల్గుతుందని డీవై ఈఈ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లి పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



మహాముత్తారం(మల్హర్): మల్హర్ మండలంలోని తాడిచర్ల మానేరువద్ద భూపాలపల్లి మండలం నేరేడుపల్లికి చెందిన కొంతమంది నాలుగు ట్రాక్టర్లలో ఇసుకను లోడ్ చేస్తున్న క్రమంలో శుక్రవారం కొయ్యూర్ ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో దాడిచేసి నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ట్రాక్టర్లను రేంజ్ కార్యాలయానికి తరలించి కేసునమోదు చేసినట్లు తెలిపారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని వేములపల్లి, పోతుగల్ గ్రామాల్లోని వాగుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. వేములపల్లి వాగు నుంచి వరికోల్ గ్రామానికి చెందిన చెక్క కుమారస్వామి, మాసు తిరుపతి, పోతుగల్ వాగు నుంచి అదే గ్రామానికి చెందిన చింతల రవి నంబర్ లేని ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు సదరు వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి ఇసుక అనుమతి లేకుండా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వాహనాలను ఠాణాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మహాముత్తారం: మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన రైతు లింగంపల్లి సాంబయ్య(62) క్రిమిసంహారక మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 15రోజుల క్రితం కుటుంబసభ్యులతో కలిసి వ్యవసాయ పనులకు వెళ్లిన సాంబయ్య మధ్యాహ్నం సమయంలో కుటుంబ సభ్యులు సమయానికి భోజనం అందించలేదని ఘర్షణ పడ్డాడు. అదేరోజు సాయంత్రం ఇంటికి చేరుకున్నాక పనిచేసినకూడా సమయానికి భోజనం అందించలేదని మనస్తాపానికి గురై ఇంట్లో గడ్డిమందు తాగాడు. ఈక్రమంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. భార్య కమల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మహేందర్ తెలిపారు.

శతచండీ యాగం

ఎల్కతుర్తి : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో దివంగత టీడీపీ సీనియర్ నాయకుడు బోయినపల్లి రామారావు కొడుకు శ్రీధర్ రావు మూడ్రోజులుగా శతచండీ యాగం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు యాగానికి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. యాగంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రి ఆవరణలో వైద్యశాలకు వచ్చే రోగుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్లు దిలీప్ కుమార్, మధురిమ, వాణి, శారద, నాగదేవి, స్వరూప, జోష్న, నర్సింగరావు, రాజు, భాస్కర్, లక్ష్మణ్, విజయ్, రంజిత్, కుమార్, సౌజన్య, మీనా, రాణి, రాము, వెంకన్న, కోటి, మురళి, సునీల్, సంతోష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని తిప్పికొట్టాలి

మహబూబాబాద్ అర్బన్: మహనీయుల స్ఫూర్తితో దేశంలో జరుగుతున్న మతోన్మాదాన్ని తిప్పికొట్టాలని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు మైస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి, రైల్వే స్టేషన్ సెంటర్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్, జ్యోతి బాపూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, జార్జిరెడ్డి చిత్ర పటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు రమేష్, విష్ణువర్ధన్, ఉపేందర్, సువర్ణ, సైదుల్ రెడ్డి, రాచకొండ ఉపేందర్, విద్యాసాగర్, విజయ, సత్యం, అనిత, హరిని, మంజు, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం: ములుగుపల్లిలో..



మహాముత్తారం: విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ



భూపాలపల్లి అర్బన్: మాట్లాడుతున్న శ్రీనివాసరావు



భూపాలపల్లి అర్బన్: నివాళులర్పిస్తున్న అప్పం కిషన్

అందరివాడు అంబేడ్కర్

అంబేడ్కర్ ఏ ఒక్క కులానికో.. మతానికో చెందినవాడు కాదని.. మానవజాతి సమస్తం బాగుండాలని, ప్రతివర్గానికి సమాన ఫలాలు అందాలని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా వాడవాడలా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



భూపాలపల్లి రూరల్: నివాళులర్పిస్తున్న గండ్ర



భూపాలపల్లి రూరల్: నివాళులర్పిస్తున్న కీర్తిరెడ్డి



టేకుమట్ల: రామన్నగూడెం తండాలో..

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల్లో వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి హాజరై మాట్లాడారు. అంబేడ్కర్ ముందుచూపుతో చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని భావించి, ఆ విషయాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ, గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, బహుజన సమాజ్‌వాదీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు గజ్జి విజేందర్, దళిత్ శక్తి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్, ఎమ్మార్పీఎస్ (టీఎస్) రాష్ట్ర నాయకులు రేనుకుంట్ల కొమురయ్య తదితర సంఘాల నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భూపాలపల్లి అర్బన్: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు తెలిపారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఏరియాలోని అంబేడ్కర్ స్టేడియంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఎంవీ రావు, వెంకటయ్య, రామలింగం, జ్యోతి, సత్యనారాయణ, తుకారాం, రమేష్, చంద్రశేఖర్, మోహన్, కుమారస్వామి, చంద్రమొగిలి, ఆగయ్య పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లోని విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు, వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్‌లు పూలమాలలు వేశారు. సింగరేణి కార్మిక సంఘాలైన బీఎంఎస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, బీఆర్ఎస్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించి అంబేడ్కర్ సేవలను కొనియాడారు.

మహాముత్తారం: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం మండలంలోని వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహాముత్తారం(మల్హర్): అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలకేంద్రతో పాటు తాడిచర్లలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాలతో పాటు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం పంచాయతీలో సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. కాళేశ్వరం సబ్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ లేతకరి రాజయ్య ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు జరిపారు. ఎమ్మార్పీస్ గ్రామశాఖ అధ్యక్షుడు గణపతి ఆధ్వర్యంలో వేర్వేరుగా జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా వారు అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. వారి వెంట ఎంపిటీసీ మమత, ఉపసర్పంచ్ పవన్, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంతో పాటు గిద్దెముత్తారం, జూకల్, నవాబుపేట, నైన్‌పాక, చల్లగరిగ, జడల్‌పేట, తదితర గ్రామాల్లో బి.ఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. గిద్దెముత్తారంలో టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.

కాటారం: అంబేడ్కర్ జయంతి వేడుకలను కాటారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో, అంబేడ్కర్ సంఘం, బీఎస్పీ, దళిత శక్తి ప్రొగ్రాం, పలు కుల సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులుర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంబట్‌పల్లిలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనగారిన కులాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అన్నారు. రాజ్యాంగంలో పేదలకు హక్కులు కల్పించి, ఎలా వినియోగించుకోవాలో తెలిపారన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీసెల్ అధ్యక్షుడు ప్రీతం, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, భూపాలపల్లి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి, దళిత సంఘం నాయకులు పత్తి మల్లేష్, అంబట్‌పల్లి సర్పంచ్ విలాస్‌రావు పాల్గొన్నారు.



పలిమెల: పంకెన గ్రామంలో..



పలిమెల: మండల కేంద్రంలో..



మహాముత్తారం(మల్హర్): తాడిచర్లలో..



భూపాలపల్లి రూరల్: బీఆర్ఎస్ కార్యాలయంలో..



మహాముత్తారం(మల్హర్): నివాళులర్పిస్తున్న కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి



కాటారం: మండల పరిషత్ కార్యాలయంలో..



చిట్యాల: మండల కేంద్రంలో..



కాళేశ్వరంలో..



నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్(టీఎస్) నాయకులు



గణపురం: నివాళులర్పిస్తున్న కేటీపీపీ చీఫ్ ఇంజనీర్

అనాథ బాలలను ఆదుకుంటాం

కాటారం: అనాథ బాలలను అన్ని విధాలుగా ఆదుకుంటామని బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ పిరికి సుధాకర్, నందసాని రాజేంద్రప్రసాద్ అన్నారు. కాటారం మండలం మద్దులపల్లిలో అనాథలుగా మారిన బాలల ఇంటికి శుక్రవారం బాలల సంక్షేమ సమితి సభ్యులు చేరుకొని ఆరాతీశారు. కుటుంబ పరిస్థితులు, అనాథ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చదువు మధ్యలో ఆపేసిన బాలలను పాఠశాలలో చేర్పించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు అందించే స్పాన్సర్స్ షిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని తిమోతి బాలుర ఆశ్రమంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ జిల్లా ఇంచార్జి వెంకటస్వామి, రాజకొంరయ్య, సోషల్ వర్కర్ శైలజ, కుమార్. తదితరులు పాల్గొన్నారు.



పిల్లలతో మాట్లాడుతున్న సంక్షేమ సమితి సభ్యులు

అనాథ పిల్లలకు చేయూత

మొగుళ్లపల్లి: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలకు స్థానిక ఎస్సై జాడి శ్రీధర్ అండగా నిలిచారు. కొన్ని సంవత్సరాల క్రితం తల్లి, ఇటీవల తండ్రి అనారోగ్యంతో మరణించడంతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కూతురు రమ్య, కుమారుడు అభినయ్ అనాథలుగా దిక్కు తోచనిస్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీధర్ వారి ఇంటికి వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకుని క్వింటా బియ్యం అందించారు. మెట్టుపల్లి గ్రామానికి చెందిన దర్శనాల సురేష్ ఆనాథ పిల్లలకు రూ.2,000 ఎస్సై చేతుల మీదుగా అందజేశారు.

'నిరుద్యోగ మార్చ్'ను విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

చిట్యాల: వరంగల్ నగరంలో నేడు (శనివారం) నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ప్రశ్నపత్రాలను లీకేజీ చేస్తూ నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల న్యాయం చేసేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న వరంగల్‌లో నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని నిరుద్యోగులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, జిల్లా కార్యదర్శి మోర్తాల రాజేందర్, సీనియర్ నాయకులు గుండ సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గజనాల రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్, శ్రీహరి, జలిగాపు ఓదెలు, జయపాల్, నరేష్, జంజర్ల సురేష్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో భద్రంగా ఉండొచ్చు

టేకుమట్ల(రేగొండ): సీసీ కెమెరాలతో భద్రంగా ఉండొచ్చని, కావున ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కోరారు. శుక్రవారం రేగొండ మండలంలోని రంగయ్యపల్లిలో మేము సైతంలో భాగంగా సీసీ కెమెరాలపై స్థానిక సర్పంచ్ దగ్గు సంధ్యావెంకన్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లోని కూడలీలో, రద్దీ ప్రాంతాల్లో.. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోని వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. వ్యాపారులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి దొంగతనాలకు తావులేకుండా ఉండవచ్చని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, కావున తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకరించాలని కోరారు. మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీల్లో త్వరలోనే అందరి సహకారంతో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నేర రహిత మండలంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సర్పంచ్, ఎంపీటీసీ విరాళాన్ని ఎస్సైకి అందించారు.



ఎస్సైకి విరాళాలు అందిస్తున్న గ్రామస్తులు

ఎంజేపీ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష

మొగుళ్లపల్లి: మహాత్మా జ్యోతిరావు గురుకుల కళాశాలలో ఇంటర్, డిగ్రీలో ప్రవేశాల కోసం విద్యార్థులు ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ఎంజేపీ గురుకుల ప్రిన్సిపాల్, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 16 వరకు దరఖాస్తులు స్వీకరించి, 29న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బోరు మోటార్ అందజేసిన కౌన్సిలర్

భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలోని తాగునీటి బోరుకు మోటార్‌ను 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు. నూతనంగా వేసిన బోరుకు మోటారు లేక భక్తులకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాస్ రూ.35వేల విలువైన మోటారును అందించి నీటి సరఫరాను ప్రారంభించారు. కార్యక్రమంలో అర్చకులు డింగరి మురళీక్రిష్ణమాచార్యులు, రాధాక్రిష్ణమాచార్యులు, హనుమాన్ మాలాధారులు, భక్తులు రమేష్, బాలాజీ వేణుగోపాల్, నాగపురి సమ్మయ్య, మీనం ప్రవీణ్ పాల్గొన్నారు.



భక్తులతో కౌన్సిలర్ శ్రీనివాస్

రక్తదానం గొప్పది

ములుగు రూరల్: అన్ని దానాల్లో రక్తదానం చాలా గొప్పదని చైల్డ్‌ఫండ్ ఇండియా -లింక్ వర్కర్ స్కీం వైద్యాధికారి రవళిరాజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పత్తిపల్లిలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్లని అన్నారు. గ్రామంలో యువత 10 యూనిట్ల రక్తం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నివేదిత రెడ్డి, డీఈఓ విజయ్ చందర్, కుమారస్వామి, ఏఎన్ఎం తిరుపతమ్మ, ఉప సర్పంచ్ వెంగళ్‌రావు, అజ్మీరా దేవేందర్, రాజేందర్, రామక్రిష్ణ, తిరుపతి, రవీందర్, రాజేష్, శ్రీనివాస్, బాబు, గణేష్, మురళి పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న రవళిరాజ్

విగ్రహావిష్కరణకు తరలిన ప్రజాప్రతినిధులు, అధికారులు



హైదరాబాద్‌కు తరలిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

చిట్యాల: హైదరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు మండలం నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు శుక్రవారం తరలివెళ్లారు. ఎంపీడీఓ రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, సర్పంచ్‌లు వెళ్లారు.